

## రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు 'శ్రీవేద' విద్యార్థులు


రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన శ్రీవేద విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లి

రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు శ్రీవేద విద్యార్థులు ఎంపికైనట్లు చైర్మన్ ఆర్.రామమోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 21, 22వ తేదీలలో విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు మోక్షిత, రజియా, అంజు ఎంపికైనట్లు తెలిపారు. కోయంబత్తూరులో జరిగే పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి, కరస్పాండెంట్ ఆర్.లక్ష్మీనారాయణరెడ్డి అభినందిస్తూ ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఉపేంద్రరెడ్డి, ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ మహేంద్ర విద్యార్థులను అభినందించారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు : యుటిఎఫ్


పోలీసుల నిర్బంధంలో మదనపల్లె, పీలేరు, నందలూరు యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-పీలేరు

ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని ఉద్యమాలను ఆపలేరని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సదాశివరెడ్డి తెలిపారు. ప్రభుత్వం తమకు ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులు యుటిఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడలో తలపెట్టిన 36 గంటల నిరసన కార్యక్రమానికి తరలివస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగులను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు ప్రభుత్వంలో నుంచి రావాల్సిన ఆర్థిక బకాయిలను చెల్లించాలని, ప్రతి నెల ఒకటవ తేదీన వేతనాలు ఇవ్వాలని కోరుతూ చేపడుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగానే మంగళవారం నుంచి 36 గంటల ధర్నా కార్యక్రమాన్ని తాము విజయవాడలో చేపట్టామన్నారు. తమకు అందాల్సిన పిఆర్‌సి, డిఎ, పిఎఫ్, ఎపిజిహెచ్ రుణాలు, సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలన్నారు. విజయవాడకు వెళ్ళనీయకుండా పీలేరులోనూ పోలీసులు అరెస్టు చేయడం బాధాకరమని తెలిపారు. అరెస్టు అయిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు శివారెడ్డి, జిల్లా కార్యదర్శి అక్రమ్ బాష, చెంగారెడ్డి, రాధాకృష్ణ, విశ్వనాథరెడ్డి, రఫీ, సుధాకర్ ఉన్నారు. **నందలూరు:** పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బకాయిల సాధన కోసం విజయవాడలో నిర్వహిస్తున్న యుటిఎఫ్ పోరుబాటకు వెళ్లకుండా ముందస్తుగా యుటిఎఫ్ నాయకులను పోలీసులు అక్రమంగా నిర్బంధించడం అప్రజాస్వామికమని యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఎం.హరినాథ్, కార్యదర్శి కె.రమేష్ బాబు, ఆర్థిక కార్యదర్శి వీరనాల సుధాకర్ విమర్శించారు. అక్రమంగా అరెస్టు చేయడం తగదన్నారు. **మదనపల్లి :** బకాయిలు అడిగితే నిర్బంధాలు చేయడం దుర్మార్గమని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పురం వెంకటరమణ విమర్శించారు. విజయవాడకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు.

# నమ్మి ఓటేస్తే మూడు నామాలు పెడతారా?

### - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు



రాయచోటి : పంగనామాలు పెట్టుకుని నిరసన తెలుతుపున్న కార్మికులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మున్సిపల్ కార్మికులు రెగ్యులర్ చేస్తారని జగన్‌ను నమ్మి ఓటేస్తే మూడు నామాలు పెడతారా? అని ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రెగ్యులర్ చేయకపోతే జగన్ ప్రభుత్వాన్ని మూడు పంచ నామా పెట్టిందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు పేర్కొన్నారు. సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం మున్సిపల్ కార్మికులు మున్సిపల్ ఆఫీస్ నుంచి విగ్రహం వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. 15 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం 3 దఫాలుగా చర్చలు జరిపి హెల్త్ అలవెన్స్ జీతంలో కలపి ఇస్తామని, రెగ్యులర్ చేస్తామన్నా హామీని విస్మరించడం తగదన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు 11వ పిఆర్‌సిలో బేసిక్ అయినా వేతనంగా ఇవ్వాలని పేర్కొన్నారు. జనాభాకు అనుగణంగా కార్మికుల సంఖ్య పెంచి ప్రస్తుతం పని చేస్తున్న వారిపై పని భారం తగ్గించాలని పేర్కొన్నారు. మాస్కు గ్లౌజులు, కొబ్బరి నూనె, చెప్పులు ఇవ్వలేదని తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి నరసింహ, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్ర, కెవిపిఎస్ జిల్లా కో-కన్వీనర్ డి.సి.వెంకటయ్య మాట్లాడుతూ కనీస వేతనాలు ఇవ్వకపోతే కుటుంబం ఎలా గడుస్తుందని ప్రశ్నించారు. ఇప్పుడైనా ప్రభుత్వం చర్చ లకు పిలిచి సమస్యల పరిష్కరించి న్యాయం చేయాలని, లేకపోతే వారి ఉద్య మాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో చెన్న య్య, రాం బాబు, రమణ, తిరుపాల్, సురేంద్ర, అశోక్, రవి, సురేష్, మంగమ్మ పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

### - 21వ రోజుకు ఎస్ఎస్ఎస్ ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల రాష్ట్రవ్యాప్త సమ్మె మంగళవారం 21వ రోజుకు చేరింది. స్థానిక కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు అనకాపల్లి జిల్లాకు చెందిన సమగ్ర శిక్ష ఉద్యోగి వాసుదేవ్ మృతి బాధాకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. విద్యాశాఖలో కీలకపాత్ర పోషిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. సిఎం జగన్ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తాననే వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్రశిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలన్నారు. ఉద్యోగులకు పిఆర్‌సి అమలు చేయకుండా నెలల తరబడి వేతనాలు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం ఆపేది లేదని తెలిపారు. తక్షణం సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష జెఎసి నాయకులు పాల్గొన్నారు.

# ఒంటి కాలిపై నిల్చుని నిరసన



- రాస్తారోకో, ధర్నాలతో ఆందోళన
- ఎస్మా జిఒ ప్రతులు దహనం
- కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు
- 29వ రోజూ కొనసాగిన సమ్మె
- పార్టీలు, ప్రజల నుంచి పెరుగుతున్న మద్దతు

**తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ అన్నమయ్య జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 29వ రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తూనే కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తున్నారు. ఎస్మా ప్రయోగ జిఒ ప్రతులను దహనం చేస్తూ, రహదారులపై రాస్తారోకో, ధర్నాలు చేస్తూ తమ నిరసనను తెలియజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది.**

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

జిల్లా కేంద్రమైన రాయచోటిలో మంగళవారం రిలే దీక్షలు నాల్గవ రోజూ కలెక్టరేట్ ఎదుట జాతీయ రహదారి మీద కిలో మీటర్ పొడవునా ఒంటి కాలిపై నిలబడి ఎస్మాను వ్యతిరేకిస్తూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అంగన్వాడీ యూనియన్ నాయకులు విలేకర్లతో మాట్లాడుతూ పాదయాత్రలో వేతనాలు పెంచుతానని ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్ల కొకసారి జీతాలు పెంచుతామని ఎన్నికల ముందు ఎందుకు చెప్పలేదన్నారు. జీతాలు పెంచకపోతే భవిష్యత్‌లో గుణపాఠం చెబుతారని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు, అంగన్వాడీల జిల్లా కోశాధికారి పి.బంగారుపాప, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.భాగ్య లక్ష్మి, ఖాజాబి, సిద్దమ్మ, అరుణ, గౌరి, చంద్రకళ, అరుణ, సునంద, రాయచోటి, సంబేపల్లి, చిన్నమండెం, కురబలకోట, పెద్దమండ్యం మండలాల అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.నరసింహ పాల్గొని సంఘీభావం తెలిపారు. **రాజంపేట అర్బన్ :** ప్రభుత్వం నిరంకుశంగా అంగన్వాడీలపై ప్రయోగించిన ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ డిమాండ్ చేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నుంచి అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఆర్అండ్‌బి అతిథి గృహం వరకు ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు శివరంజని, విజయ, పార్వతి పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన సమ్మెకు, మద్దతుగా, సిఐటియు ఆధ్వర్యంలో టోల్‌గేట్‌లోని గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఐసిడిఎస్ కార్యాలయం సమీపంలో సమ్మె చేస్తున్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వారి వద్దకు వచ్చి సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సి హెచ్ చంద్రశేఖర్, అంగన్వాడీ యూనియన్ నాయకులు, కార్యకర్తలు శ్రీలక్ష్మి, వనజ కుమారి, శ్రీరమాదేవి, రాధా కుమారి, జి.పద్మావతి, వెన్నెల,దుర్గ, శిరీష, లీలావతి, జయకుమారి, సుజాత, మునీంద్ర, ఈశ్వరమ్మ, కుమారి, నాగరాణి, వాణి, స్వర్ణలత, గీత, సురేఖ, కళ, రెడ్డమ్మ, రోజా, చెంచులక్ష్మి, బేబీ, సునీత, ఏఐటీయూసీ నాయకులు సరోజ నిర్మల నాగమణి పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం. జిల్లా అధ్యక్షులు, ఎం.జయరామయ్య, సిపిఎం మండల కార్యదర్శి, లింగాల యానాదయ్య, సిఐటియు, మండల కోశాధికారి, కరతోటి హరి నారాయణ, సిఐటియు, మండల సహాయ కార్యదర్శి, ముత్యాల శ్రీనివాసులు, ఎపిఎండిసి యూనియన్ అధ్యక్షులు పూలగంటి. శ్రీనివాసులు, శంకర్ రాజు, సురేంద్ర, శ్రీనివాసులురెడ్డి, కెవిపిఎస్ నాయకులు నాగిపోగు పెంచలయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ నాయకులు, హరి, శివ వర్మ, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు, కేశవులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు, బొజ్జ శివయ్య మద్దతు తెలిపారు. **మదనపల్లి :** అంగన్వాడీ కార్యకర్తలపై ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మాను రద్దు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రజా సంఘాల నేతలు హెచ్చరించారు. ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలపై ప్రయోగించిన నిరంకుశ ఎస్మా చట్టాన్ని, మున్సిపల్ కార్మికులపై నిర్బంధాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మదనపల్లె పట్టణం బెంగళూరు బస్టాండ్‌లో కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఎస్మా రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ముఖ్యమంత్రి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాస్తారోకో సందర్భంగా బెంగళూరు బస్టాండ్‌లో ట్రాఫిక్ స్తంభించింది. వన్ టౌన్ సిఐ మహమ్మద్ అలీ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ నియంత్రించేందుకు కృషి చేశారు. పోలీసులు, నాయకుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కార్మికులపై ఎస్మాను ప్రయోగించి తన నిరంకుశ పాలనను నిరూపించుకుందన్నారు. తక్షణమే ప్రభుత్వం ఎస్మాను ఉపసరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి టి.హరిశర్మ, చేనేత ఐక్యవేదిక నాయకులు నాగరాజు, సిఐటియు నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నారాయణ, ఆశా కార్యకర్తల యూనియన్ నాయకులు సవిత, విఒఎ సంఘం నాయకులు సుమతి, విశ్వనాథ్, చేనేత కార్మిక సంఘం నాయకులు నాగేంద్ర ప్రసాద్, భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు చిన్నికృష్ణ, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు రెడ్డిప్రసాద్, చాంద్ బాషా, టాక్సీ డ్రైవర్స్ యూనియన్ నాయకులు అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వీరప్ప, ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్, విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు రాజశేఖర, రైతు సంఘం నాయకులు చలపతి, అంగన్వాడీ యూనియన్ నాయకులు భాగ్యమ్మ, లక్ష్మీదేవి, అనసూయమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. లక్కిరెడ్డిపల్లి :ప్రభుత్వం అంగన్వాడీలకు వేతనాలు పెంచే వరకు విధుల్లో చేరమని లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షులు సుకుమారి అన్నారు. లక్కిరెడ్డిపల్లి మహిళా శిశు సంక్షేమ ప్రాజెక్టు కార్యాలయం అంగన్వాడీలు ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ కార్యదర్శి ఓబులమ్మ, సెక్టార్ లీడర్లు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం, గాలివీడు మండలాలకు చెందిన అంగన్వాడీ, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు



మదనపల్లె : రాస్తారోకో చేస్తున్న అంగన్వాడీలు, ప్రజా సంఘాల నాయకులు



రైల్వేకోడూరు : నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలు, కార్మిక సంఘం నాయకులు

## క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ప్రసాదించడంతోపాటు వివిధ ప్రాంతాల మధ్యన సత్సంబంధాలు నెలకొల్పుతాయని ఊటుకూరు ఎంపిటిసి నాగ చంద్రశేఖర్‌రెడ్డి తెలిసారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా ఉత్సవంలో భాగంగా ఊటుకూరు పంచాయతీ పరిధిలో వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ క్రీడా జట్లు విశేష ప్రతిభ కనబరచి మండల స్థాయికి ఎంపికైన సందర్భంగా ఊటుకూరు సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి వెంకట శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరాజు, సర్పంచ్ పల్లెపాగు ఈశ్వరయ్య మాట్లాడుతూ ఊటుకూరు గ్రామ పంచాయతీ యువత క్రీడలతో పాటు అన్ని రంగాలలోనూ రాణించి దేశం గర్వించే అత్యుత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి దేశానికి పరిచయం చేయాలన్న సత్సంకల్పంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపడుతున్నారని తెలిపారు. క్రీడల ద్వారా ఆరోగ్యం, మానసిక వికాసంతో పాటు ఉపాధి కూడా లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ యువత తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి 2017లో భారతదేశం నుంచి అంతర్జాతీయ బాస్కెట్‌బాల్ కు ప్రాతినిధ్యం వహించిన నాగ జస్వంత్‌రెడ్డి పాల్గొని క్రీడాకారులకు క్రీడా ప్రేరణ కల్పించి ప్రోత్సహించారు. అనంతరం మండల స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు క్రీడా సామగ్రి, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ సంక్షేమ శాఖ సహాయకులు మణికంఠ, మహిళా కార్యదర్శి బేబీ, సచివాలయ సహాయకుడు వెంకటయ్య, డిజిటల్ అసిస్టెంట్ రాణి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ వేడుకలకు తరలిరండి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కర్నూలులో ఈ నెల 12, 13వ తేదీలలో నిర్వహించే ఎస్‌టియు వజ్రోత్సవ వేడుకలకు ఉపాధ్యాయులు తరలిరావాలని ఎస్‌టియు రాజంపేట ప్రాంతీయ కన్వీనర్ నీరుగట్టు నరసింహులు పేర్కొన్నారు. స్థానిక యూనియన్ కార్యాలయంలో మంగళవారం వజ్రోత్సవ వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించే కార్యక్రమానికి ఉపాధ్యాయులు, మేధావులు, విద్యా వంతులు, నాయకులు భారీగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు మురళీ మనోహర్, ఓబులేసు, గుండుబోయిన శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి, పిల్లి రామకృష్ణ, సత్యనారాయణ, నాగరాజు, షఫి, సంజీవ్ ప్రసాదు, ప్రసాద్‌రెడ్డి, మల్లి, జయరామ్, రవి, వేణుగోపాల్, చంద్రశేఖర్, శివసుబ్రమణ్యం, స్వామినాథం, శంకర్ నాయక్, సురేంద్ర, భాస్కర్ సూరి, మల్లికార్జున రాజు, భాస్కర్ రాజు, వెంకటేశ్వర్లు, పెంచలయ్య పాల్గొన్నారు.

## జగనన్న పాలన దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

జగనన్న పాలన దేశానికే ఆదర్శనీయమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర పూర్తయి నేటికి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా రాయచోటి వైఎస్‌ఆర్‌సిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కేక్ కటింగ్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతి, ప్రజా సంక్షేమాన్ని ఓ మేలిమలుపు తిప్పిన ప్రజా సంకల్పయాత్ర లాంటి చారిత్రక ఘట్టంలో మనమంతా భాగస్వామ్యులు అయినందుకు గర్వపడుతున్నామని చెప్పారు. నిరాశ, నిస్పృహలకు లోనై ఆందోళన చెందుతున్న రాష్ట్ర ప్రజలకు తాను ఉన్నానంటూ ధైర్యం చెప్పిన జనంతో కలిసి అడుగులు వేసిన జగన్ ప్రజా సంకల్పయాత్రకు ఐదేళ్లు పూర్తయిందని చెప్పారు. 3648 కిలోమీటర్ల మేర చేసిన పాదయాత్ర ఇచ్ఛాపురంలో ముగిసిందన్నారు. ముఖ్యమంత్రిగా వై.ఎస్ జగన్ సాగిస్తున్న పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, రాష్ట్ర సంక్షేమాన్ని క్షేత్ర స్థాయికి తీసుకెళ్లడంలో విజయం సాధించారన్నారు. రాష్ట్ర ఖాజానా నుంచి రూ.2.50 లక్షల కోట్లు ు ప్రజల దగ్గరికి నేరుగా చేరవేసిన నాయకుడికి ప్రజల గుండెల్లో నిలిచారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మైనారిటీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హారూన్, ఆసిఫ్ అలీ ఖాన్, ఫయాజ్ మహమ్మద్, బిసి సెల్ విజయ భాస్కర్,గౌస్ ఖాన్, కొలిమి ఛాన్‌బాషా, రియాజ్,అల్తాఫ్, సుగవాసి శ్యామ్, జానం రవీంద్ర యాదవ్,అన్నా సలీం, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జి బాబు, నేలపాటి వెంకటేష్, ముదిరాజ్ యువసేన జిల్లా అధ్యక్షుడు విక్కీ దేవేంద్ర, మూసా, కో ఆప్షన్ అయ్యవారు రెడ్డి, ఆసిఫ్ అలీ ఖాన్, హజరత్ ఖాదర్ వలీ, సంజీవయ్య, జావీద్, అమీర్ పాల్గొన్నారు.

## శ్మశాన వాటికకు రూ.8 లక్షలు మంజూరు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్


మండల పరిధిలోని పెద్దకారంపల్లి పంచాయతీ పరిధిలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ముస్లిం శ్మశాన వాటిక నిర్మాణంలో భాగంగా స్లాబ్ కల్వర్టు, బోరు మోటార్ కొరకు జిల్లా పరిషత్ నిధుల ద్వారా రూ.8 లక్షలు నిధులు మంజూరైనట్లు జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి జాహిద్ అలీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ ద్వారా నిధులు మంజూరు చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డికి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తేక్వాండోలో రేశ్వంత్‌రాజు ప్రతిభ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్



నేటి యువత, విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలోనూ రాణిస్తూ తమ ప్రతిభ చాటుకుంటున్నారు. ఆధునిక పోటీ ప్రపంచంలో చదువు ఒక్కటే సరిపోదని, ఇతర కళలు, క్రీడల్లోను రాణించినప్పుడే తమ పిల్లలు సర్వతోముఖాభివృద్ధి చెందుతారని తల్లిదండ్రులు కూడా ఆలోచిస్తున్నారు. అదే కోవకు చెందిన రాజంపేట పట్టణంలోని విద్యుత్ నగర్‌లో నివాసం ఉంటున్న పద్మావతమ్మ, చంద్రశేఖర్ రాజుల కుమారుడు రేశ్వంత్ రాజు స్థానిక రెయిన్‌బో పాఠశాలలో ఆరవ తరగతి చదువుతూ ఒలంపిక్ యుద్ధ క్రీడ అయిన తేక్వాండోలో రాణిస్తూ తన ప్రతిభను చాటుకుంటున్నాడు. మాస్టర్ బి.సునీల్ స్థాపించిన ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో గత ఏడాదిగా శిక్షణ పొందుతూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని పతకాలు సాధిస్తున్నాడు. విశేష నైపుణ్యం కనబరిచి ప్రత్యర్థులను మట్టి కరిపిస్తున్నాడు. 2023 అక్టోబర్ 29వ తేదీన కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించాడు. అలాగే, గత ఏడాది డిసెంబర్ 9, 10వ తేదీలలో బెంగళూరులో జరిగిన జాతీయ స్థాయి తేక్వాండో పోటీలలో పాల్గొని రజక పతకం సాధించాడు. డివిజన్, జిల్లా స్థాయి పోటీలలో పలుమార్లు పతకాలు సాధించి ఎందరో పిల్లలకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. **అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే లక్ష్యం :** తల్లిదండ్రుల ప్రోత్సాహం, మాస్టర్ సహకారంతో మరింత కఠోర శిక్షణ పొంది అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే నా ప్రధాన లక్ష్యమని రేశ్వంత్‌రాజు అన్నారు. మార్షల్ ఆర్ట్స్ సాధన వలన నా శరీరం తేలిక అవడంతో పాటు, చదువులోనూ సక్రమమైన ఏకాగ్రత కుదిరి రాణించగలుగుతున్నాను.


వాసవి క్లబ్‌కు ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

## వాసవి క్లబ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాశక్తి-పీలేరు :** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా వి211ఎ పరిధిలోని క్లబ్బుల పదాధిపతుల ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పీలేరు వాసవి క్లబ్ గ్రేటర్, వాసవి కపుల్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 30 క్లబ్బుల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, జోన్ చైర్మన్, క్యాబినెట్ కార్యదర్శి, ట్రెజరర్, వైస్ గవర్నర్లు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు, గవర్నర్ల చేత వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ హెచ్ఎస్ నాగభూషణ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందరేగా 2024 గవర్నర్ సోమిశెట్టి సురేష్ బాబు మాట్లాడుతూ జిల్లా వి211ఎలోని క్లబ్బులన్నింటినీ ఉన్నత స్థితికి తీసుకెళతానని, ప్రస్తుతమున్న క్లబ్బులతో పాటు అదనంగా మరో ఐదు క్లబ్బులను ఏర్పాటు చేస్తామని, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతపరుస్తామని పేర్కొన్నారు. మదనపల్లికి చెందిన పులిరాజా ఆనంద్ క్యాబినెట్ సెక్రటరీగా, వైస్ గవర్నర్లుగా ఎం.నగేష్, ఆమూరి మహీధర్, ఐపిసిలుగా చిత్తూరు వాణీ రమేష్, పలమనేరు రమ్యారమేష్, తిరుపతి తేజ, రీజియన్ సెక్రెటరీలుగా పామిడి జయచంద్ర, పశుపర్తి బాలాజీ, ఓఆర్ నాగేంద్ర, జోన్ చైర్పర్సన్‌గా జూటూరు అరవింద్, నరేంద్ర, సకలా రమేష్, అరూరు రామ్మూర్తి, డిస్ట్రిక్ట్ ఆఫీసర్లుగా చిత్తూరు బదరీ నాథ్, లక్ష్మీనారాయణ, అనంత మహేష్, లక్ష్మీపతి, అశోక్, పీలేరుకు చెందిన తులసికృష్ణ, భరత్, హరి ప్రసాద్, గణపతి చెంగయ్య తదితరులను జిల్లా అధికారులుగా నియామక పత్రాలను జారీ చేశారు. జిల్లాలోని 23 క్లబ్బుల ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్లు కార్యక్రమానికి హాజరయ్యారు.



విద్యార్థిని అభినందిస్తున్న సివి మధుసూదన్‌రెడ్డి, అధ్యాపకులు

## తైక్వాండోలో తేజస్వినికి రజతం

**ప్రజాశక్తి-రైల్వేకోడూరు**

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో హెచ్.తేజస్విని సిల్వర్ మెడల్ సాధించిందని ఎస్‌వి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.ఎన్.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎస్‌వి జూనియర్ కళాశాలలో ఎంపిసి మొదటి సంవత్సరం చదువుతున్న తేజస్విని గత వారం మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొని రజత పతకం సాధించిందని తెలిపారు. విద్యార్థిని తల్లిదండ్రులు హస్తి చందర్‌రాజు, సుప్రజలను స్థానిక సివి మధుసూదన్‌రెడ్డి సన్మానించారు. పతకం సాధించిన తేజస్విని జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ సి.శారద, కళాశాల డైరెక్టర్ వసుంధర, కోచ్ రవిశంకర్‌రాజు అభినందించారు.

## సిఎం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**ప్రజాశక్తి-కలికిరి**

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ ఎన్నికల నోటిఫికేషన్‌లోగా అమలు చేయాలని విసికె పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాలకుంట శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాస్, విసికె పార్టీ నాయకులతో కలిసి కలికిరిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, కాపు కార్పొరేషన్లకు వెంటనే నిధులు మంజూరు చేసి, యువతకు స్వయంఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. జంబో నోటిఫికేషన్ ఇచ్చి పెద్దసంఖ్యలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాస్, విసికె నాయకులు ముల్లంగి కృష్ణయ్య, వంగిమల గురునాథ, పాలకుంట చౌడప్ప, హరినాథ, ఎర్రబల్లి మల్లికార్జున పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

**ప్రజాశక్తి-బి.కొత్తకోట**

ఎన్నో సంవత్సరాలుగా పోరాటాల ద్వారా సాధించుకున్న భవననిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని ఎపి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలీంబాషా డిమాండ్ చేశారు. మంగళవారం పిటిఎం రోడ్ స్టేట్ బ్యాంక్ పక్కన బి.కొత్తకోట కార్పెంటర్ యూనియన్ సమావేశం కె.బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ 2018 నుంచి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న క్లెయిములను వెంటనే విడుదల చేయాలని, జిఒ నెంబర్17 ద్వారా కొట్లాది రూపాయలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వాడుకున్నారని అన్నారు. ఇప్పటికైనా సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సంక్షేమ బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వాడాలని లేనిపక్షంలో భవన నిర్మాణ కార్మికులంతా ఏకమై ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు. సమావేశంలో ట్రెజరర్ ఎస్.గఫూర్, యూనియం నాయకులు రమేష్, శ్రీనివాసులు, జె.బాబాజాన్, ప్రసాద్, ఎస్.కాముషా, సి.కుమార్, షౌకత్ పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించాలి

**ప్రజాశక్తి-వీరబల్లి**

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని స్థానిక జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ రఘురామయ్య పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్-వన్ స్పెషల్ క్యాంపు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని దత్తత గ్రామమైన పిచ్చు కుంటపల్లెలో రోడ్డుకు ఇరువైపులా ప్రోగ్రాం ఆఫీసర్ శ్యామ్ సుందం రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మొక్కలను నాటి వాటిని పరిరక్షించుకుంటే ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు ఆరోగ్యాని ఇస్తాయని అన్నారు. గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు భాస్కర్, ప్రసాద్, రమేష్, రామ నారాయణరెడ్డి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ప్రిన్సిపల్ రఘురామయ్య



గర్భిణులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

## గర్భిణులకు వైద్య పరీక్షలు

**ప్రజాశక్తి-నందలూరు**

గర్భిణులు ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్యసేవలు పొందాలని ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ శరత్, డాక్టర్ కార్తీక్‌లు పేర్కొన్నారు. మంగళవారం గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిహెచ్‌సిలో ప్రతి నెలా 9వ తేదీన గర్భిణులకు ప్రత్యేకంగా వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్యసేవలను గర్భిణులు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. తప్పనిసరిగా పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అప్పుడే తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. మొదటి గర్భం దాల్చిన మహిళలు సంబంధిత ఎఎన్ఎంలకు భార్య భర్తల ఆధార్‌కార్డులు, బ్యాంకు అకౌంట్ నెంబరు అందించి చేయించుకోవాలన్నారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం ద్వారా వచ్చే ఆరువేల రూపాయలను పొందవచ్చునని అన్నారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ శైలజ, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకే ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి-నిమ్మనపల్లి**

గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు ప్రజల చెంతకే ప్రభుత్వ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం ఎంపిపి నరసింహులు, స్థానిక నాయకులతో కలిసి విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న సచివాలయాల భవనాలను, రైతు భరోసా కేంద్రాలను, వైఎస్‌ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను స్థానిక సర్పంచ్‌లతో కలిసి ప్రారంభించారు. రాచవేటివారిపల్లి పంచాయతీలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, బండ్లపై పంచాయతీలో గ్రామ సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్, సామకోటవారి పల్లి పంచాయతీలో విలేజ్ హెల్త్ క్లినిక్, వెంగంవారి పల్లి పంచాయతీలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, నిమ్మనపల్లి పంచాయతీలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలను స్థానిక సర్పంచ్‌లు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీ జీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చేందుకు సిఎం జగన్ విశేషమైన కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందాలంటే గంటల తరబడి, రోజుల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదన్నారు. నేడు అన్ని సేవలను ప్రజల వద్దకే తీసుకొచ్చారని అన్నారు. ప్రజలకు గ్రామస్థాయిలోనే మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైఎస్ఆర్ విలేజ్ హెల్త్‌క్లినిక్‌లను తీసుకువచ్చి గ్రామ స్వరాజ్యానికి పటిష్ట పునాదులు వేశారని పేర్కొన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకుంటేనే గ్రామ స్వరాజ్య పరిపాలన మరింత మెరుగ్గా ముందుకు సాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు సదాశివరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, వైసిపి మాజీ మండల అధ్యక్షులు ఆర్ వి రమణారెడ్డి, వైస్ ఎంపిపి జయప్రకాశ్ రెడ్డి, సర్పంచులు సుబ్రమణ్యం, మహాదేవరెడ్డి, జె.శ్రావణి నవీన్, వెంకటరత్న, పాపులమ్మ, చంద్రాయుడు, నాయకులు చంద్రమోహన్, విజయ్ కుమార్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, వ్యవసాయ అధికారి మురళీ మోహన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

# మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



వీరబల్లి : క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న అతికారి దినేష్

**ప్రజాశక్తి-వీరబల్లి**

మండలంలో జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ ఆధ్వర్యంలో టి.సుండుపల్లి, వీరబల్లిలో జనసేన మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొదటిసారిగా జనసేనపార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ క్రికెట్ పోటీలలో దాదాపు 25 జట్లు పాల్గొంటున్నాయని చెప్పారు. ఫైనల్ మ్యాచ్‌లో తలపడే రెండు జట్లకు మొదటి బహుమతిగా రూ.30వేలు, రెండవ బహుమతిగా రూ.15వేలు, టోర్నమెంట్ ట్రోఫిని అందజేయ నున్నట్లు తెలిపారు. ప్రతి మ్యాచ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచినా ఆటగాడికి వెయ్యి రూపా యలు బహుమతి కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. మెగా టోర్నమెంట్ ద్వారా ప్రతిభ గల యువ కులను ప్రోత్సహించి క్రికెట్‌లో రాణించే విధంగా అన్ని విధాలుగా సహాకారం అందిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో టి.సుండుపల్లి, వీరబల్లి మండలాల జనసేన నాయకులు, టోర్నమెంట్ నిర్వాహకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. **రామాపురం :** మండలంలోని రాచపల్లిలో ఆర్ఆర్ఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను రాచపల్లి టిడిపి నాయకులు ప్రారంభించారు. రాయచోటి టిడిపి ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో యువకులకు క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం ప్రారంభించారు. సంక్రాంతి సంబరాలు భాగంగా యువతకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తే బాగుంటుందని నాయకులు రమేష్ రెడ్డి దృష్టికి తీసుకోవడంతో ఆయన ఆదేశాల మేరకు క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మదన్మోహన్, పలవల శివారెడ్డి, వెంకట్రాంరెడ్డి, రాజా రాజు, సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు ఖాసీం, పీరా, కిరణ్‌నాయుడు, రామ్మోహన్, దేవేంద్ర పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**ప్రజాశక్తి-నందలూరు**

మండలంలోని నందలూరు పంచాయతీలోని జ్ఞానదీప్తి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను సోమవారం కరస్పాండెంట్ జానకినాథ్, ప్రధానో పాధ్యా యులు లక్ష్మమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులతో భోగి మంటలను ఏర్పాటు చేసి, గొబ్బెమ్మ పాటలు, ఉత్సా హంగా భోగి పండుగను నిర్వహించినట్లు తెలిపారు. విద్యా ర్థులకు గాలిపటాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు రమణ, వినయ్, సురేష్, తులసీరామ్, సాదిక్ భాషా, పద్మ, నాగరత్న, దివ్య, విద్యార్థులు పాల్గొ న్నారు. **కలికిరి:** మండలంలోని రెడ్డివారిపల్లి సమీపంలో గల తపస్య విద్యా సంస్థలో కరస్పాండెంట్ రామాంజలునాయుడు, క్యాంపస్ ఇన్‌ఛార్జి శివప్రసాద్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాం కొందరు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆవరణమంతా రంగురంగుల రంగవల్లికలతో సుందరంగా ముస్తాబు చేశారు. విద్యార్థులు హరిదాసు వివిధ వేషధారణలతో, సాంప్రదాయ దుస్తులతో అందరి మనసులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో భోదన సిబ్బంది, భోదనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** స్థానిక రాయలసీమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కొండపల్లి కల్పన ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి ముగ్గులు, సంప్రదాయ పిండి వంటలు, సంప్రదాయ దుస్తులు, పిండి వంటలు, భోగి మంటలు, గొబ్బెమ్మ పాటలతో విద్యార్థులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కృష్ణచైతన్య, సూర్య చైతన్య, ఉపాధ్యాయులు ఆదినారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.



నందలూరు : సంబరాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు



రాజంపేట :సంబరాల్లో రాయలసీమ పాఠశాల విద్యార్థులు



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్‌యాదవ్

## సమన్వయంతో పనిచేద్దాం : శంకర్‌యాదవ్

**ప్రజాశక్తి-పెద్దమండ్యం**

టిడిపి,జనసేన కూటమి గెలుపే ధ్యేయంగా కలిసి పనిచేద్దామని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి శంకర్‌యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం టిడిపి, జనసేన పార్టీలు సంయుక్తంగా మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వంద రోజులకంటే తక్కువ సమయంలో వుందని, తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఆరు మండలాల అధ్యక్షులు, మండల కమిటీ, ఇతర అనుబంధ కమిటీల నాయకులు పూర్తిగా వారి సమయాన్ని పార్టీ కార్యక్రమాలు కేటాయించాలని కోరారు. వైసిపి ప్రభుత్వం పైన ఉన్న వ్యతి రేకత ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. ఓటర్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం ముగిం చాలని కోరారు. రానున్న వారం రోజుల్లో డోర్ టు డోర్ ప్రచారం ప్రారంభిస్తామని, ప్రతి ఊరికి, ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలిసి టిడిపి మేనిఫెస్టోను తీసుకువెళతామని తెలిపారు. టిడిపి, జనసేన జెండాలు నియోజకవర్గంలో ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేద్దామన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ కోఆర్డినేటర్ సాయినాథ్, నియోజకవర్గ అబ్జర్వర్ గురవారెడ్డి, మండల కన్వీనర్ జిట్టా వెంకటరమణ, రాజంపేట బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్రయాదవ్, జిట్ట రమేష్, మండల అధ్యక్షులు రెడ్డిశేఖర్‌యాదవ్, శంకర్, నూర్, అష్రఫ్, టిడిపి పవన్, చలపతి, చౌడప్ప రామ్మోహన, సుదర్శన్, నాయకులుపాల్గొన్నారు.

## సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు

**ప్రజాశక్తి-గాలివీడు**

సంక్రాంతి సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఎంఇఒ-1 పిల్లి నాగరాజు పేర్కొన్నారు. 9వ తేదీ నుంచి ఈ నెల 18వ తేదీ వరకు సంక్రాంతి సెలవు దినాలు ప్రభుత్వం ప్రకటించిందని, 19న తిరిగి పాఠశాల ప్రారంభమవుతాయని తెలిపారు. శెలవుల్లో ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నారా లోకేష్‌ను కలిసిన జయచంద్రారెడ్డి

**ప్రజాశక్తి-ములకలచెరువు**



నారా లోకేష్‌తో జయచంద్రారెడ్డి, గిరిధర్‌రెడ్డి

జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను హైద రాబాద్ లోని టిడిపి కేంద్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు నియోజకవర్గ టిడిపి నాయకులు దాసరిపల్లి జయచంద్రారెడ్డి, పారిశ్రామికవేత్త మంత్రి గిరిధర్‌రెడ్డిలు పేర్కొన్నారు. తంబళ్లపల్లిలో రాజకీయ అంశాలు , నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులు గురించి చర్చించారు. నారా లోకేష్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేసుకొని పార్టీ కార్యక్రమాలను, మేనిఫెస్టోను విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లాలని లోకేష్ ఆదేశించినట్లు తెలిపారు.

## 'ఎఐటిఎస్'లో ఘనంగా ఫ్రెషర్స్‌డే

**రాజంపేట అర్బన్ :** మండల పరిధిలోని బోయినపల్లిలో ఉన్న అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఎస్‌పివిఎన్‌కె చైతన్య, రూరల్ సిఐ మంజునాథరెడ్డి, ఎస్ఐ భక్తవత్సలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్, మాదకద్రవ్యాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ అత్యంత కీలకమైనదని, ఈ దశలో విద్యార్థులు సన్మార్గంలో నడవాలని సూచించారు. కళాశాల చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యనభ్యసించిన ఎందరో విద్యార్థులు విదేశాలలో ఉన్నతమైన కంపెనీలలో అత్యున్నత స్థితిలో ఉన్నారని, పూర్వపు విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు భవి ష్యత్తులో స్థిరపడాలని తెలిపారు. ప్రిన్సిపల్ డి.స్వర్ణలత మాట్లాడుతూ ఫ్రెషర్స్‌డే అనేది మొదటి సంవత్సరం విద్యార్థులకు శుభారంభంగా సూచించబడుతుందని, తమ కళాశాలకు స్వర్ణ పతకం అందించిన విద్యార్థిని గురించి వివరిస్తూ ఫార్మసీలో నూతనంగా అడిగిన విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకొని వార్డులు సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ద్వారకానాథ్ రెడ్డి, డైరెక్టర్ రామచంద్రారెడ్డి, అధ్యాకులు పాల్గొన్నారు.

## లాభాలబాటలో డిసిసిబి : ఎజిఎం

**గాలివీడు :** కేంద్ర సహకార బ్యాంక్ మూడు వేల కోట్ల టర్నోవర్ లాభాల బాటలో ఉందని ఎజిఎం పివి నారాయణరాజు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక డిసిసి బ్యాంక్‌లో కేక్‌కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ జిల్లాలోని అన్ని మండలాలు అన్ని బ్రాంచ్‌లో పండుగ జరుపుకున్నట్లు తెలిపారు. గాలివీడు బ్రాంచ్ ప్రారంభించి రెండు సంఘాల ద్వారా రూ.75 కోట్లు రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సివినారాయణరెడ్డి, సూపర్వైజర్ శివప్రసాద్, స్టాఫ్ అసిస్టెంట్లు ప్రమీద, మాధవి, శివ, రవికుమార్ గౌడ్, శ్రీనివాసులు రెడ్డప్ప సిబ్బంది పాల్గొన్నారు.

**IN THE COURT OF THE Addl SENIOR CIVIL JUDGE: KADAPA**

**I.A.No. 115/2023**

**O.S.No. 32/2023**

Cheepati Venkata Ramana Reddy, S/o C.Basi Reddy, aged about 62 Years, Business, Residing at Door No.31/296-3B, Ravindra Nagar, Kadapa City, YSR Kadapa District. ...పిటిషనర్

Vs

Bathala Rama Chandraiah, S/o Late B.Kailsapathi, aged about 53 years, Cultivation, Residing at Jandrapalli, H/o Dappepalli, Lakkireddypalli Mandal, Annamaiah District.

...రెస్పాండెంట్ నెం.2

**నోటీసు**

పై పిటిషన్ ఐ.ఎ.నెం.115/2023లోని పిటిషనర్ పిటిషన్ షెడ్యూల్ ప్రాపర్టీని అమ్మకూడదు అని రెస్పాండెంట్ అయిన నీ పైన మరియు ఇద్దరిపైన యాడ్‌ఇంటిరిమ్ ఇంజక్షన్ ఆర్డర్ పాస్ చేయమని పై తెలిపిన కోర్టు నందు పై ఐ.ఏ. వేసి వున్నాడు. సదరు పిటిషన్ రెస్పాండెంట్ నెం.2 అయిన నీ హాజరు నిమిత్తమై 19.01.2024వ తేదీకి వాయిదా వున్నది. కావున ఆ దినము ఉదయం 10 గంటలకు మీరు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు కావలయును. అట్లు హాజరు కాని పక్షములో పై తెలిపిన పిటిషన్ (ఐ.ఏ)ను పై తెలిపిన కోర్టు వారు మీ పరోక్షమునందు తీర్మానించెదరు.

**వాయిదా తేది:19.01.2024, కడప.**

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

**వి.ఈశ్వరరెడ్డి, బి.కాం., బి.ఎల్.,**

న్యాయవాది,

కడప.

**IN THE COURT OF THE Addl SENIOR CIVIL JUDGE: KADAPA**

**O.S.No. 32/2023**

Cheepati Venkata Ramana Reddy, S/o C.Basi Reddy, aged about 62 Years, Business, Residing at Door No.31/296-3B, Ravindra Nagar, Kadapa City, YSR Kadapa District. ...వాది

Vs

Bathala Rama Chandraiah, S/o Late B.Kailsapathi, aged about 53 years, Cultivation, Residing at Jandrapalli, H/o Dappepalli, Lakkireddypalli Mandal, Annamaiah District.

... ప్రతివాది నెం.2

**దావా సమను**

పై దావాలోని వాది agreement of sale dated: 16.5.2022 ఆస్తిని Registered చేయించమని ప్రతివాది అయిన నీ పైన మరియు ఇద్దరిపైన తెలిపిన కోర్టు నందు దావా దాఖలు చేసి వున్నాడు. సదరు దావా ప్రతివాది అయిన నీ హాజరు నిమిత్తమై 19.01.2024 తేదికి వాయిదా వున్నది. కావున ఆ దినము ఉదయం 10గంటలకు, మీరు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు కావలయును అట్లు హాజరు కానీ పక్షములో పై తెలిపిన దావాను పై తెలిపిన కోర్టు వారు మీ పరోక్షము నందు తీర్మానించెదరు.

**వాయిదా తేది:19.01.2024, కడప.**

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

**వి.ఈశ్వరరెడ్డి, బి.కాం., బి.ఎల్.,**

న్యాయవాది, కడప.

**మహారాజశ్రీ రాజంపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో**

**I.P. No. 4/2019**

తుమ్మల వెంకటయ్య, తండ్రీ బలరామయ్య, డోర్ నెంబర్ 5/73, కొల్లావారిపల్లి గ్రామం, మిట్ట మీద పల్లి పోస్ట్, రాజంపేట మండలం, కడప జిల్లా ప్రస్తుతం అన్నమయ్య జిల్లా.

...పిటిషనర్

వర్సెస్

R4 బొల్లినేని బాబు తండ్రి సుబ్బరాయుడు డోర్ నెంబర్ 1/33 మిట్టమీదపల్లి గ్రామం & పోస్ట్, రాజంపేట మండలం, కడప జిల్లా ప్రస్తుతం అన్నమయ్య జిల్లా.

R7 తలపనేని రెడ్డయ్య తండ్రి నారాయణ డోర్ నెంబర్ 3/23, మిట్టమీదపల్లి గ్రామం & పోస్ట్, రాజంపేట మండలం, కడప జిల్లా ప్రస్తుతం అన్నమయ్య జిల్లా

R14. బాలిపోగు సుదర్శన్ తండ్రి సుబ్బరాయుడు , డోర్ నెంబర్ 3/17, చవనవారిపల్లి గ్రామం, జీ.పురం పోస్టు, రాజంపేట మండలం, కడప జిల్లా ప్రస్తుతం అన్నమయ్య.

...రెస్పాండెంట్స్ 4,7&14

పై కనబరిచిన పిటిషనర్ తనని ఇన్సాల్వెంట్‌గా తీర్మానించమని కొరుచూ పై కోర్టులో ఐ.పి. దాఖలు చేసియున్నారు..ఆక్షేపణలు ఉన్న యెడల 12.01.2024 తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మనవి చేసుకోవలెను. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//

**పి.ఆనంద కుమార్**

పిటిషనర్ పరం అడ్వకేట్, రాజంపేట



ఎస్ఎస్ఎ సిబ్బందికి నిత్యావసర సరుకులు అందిస్తున్న ఉపాధ్యాయులు

## ఎస్ఎస్ఎ సిబ్బందికి ఉపాధ్యాయుల బాసట

**ప్రజాశక్తి-బి.కొత్తకోట**

తమ సమస్యలు పరిష్కారం కోసం మండల వనరుల కేంద్రంలో పనిచేస్తున్న ఎస్ఎస్ఎ సిబ్బంది 21 రోజులుగా సమ్మెలో ఉన్నారు. వారికి నాలుగు నెలలుగా జీతాలు అందకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం మండల వనరుల కేంద్రంలో పనిచేస్తున్న పది మంది సిబ్బందికి రూ.లక్ష విలువ చేసే నిత్యావసర సరుకులను అందించారు. తమ ఇబ్బందులను గుర్తించి మా కుటుంబ పోషణకై నిత్యావసర సరకులు అందించిన ఉపాధ్యాయులకు ఎంఆర్‌సి సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒలు రెడ్డిశేఖర్, భీమేశ్వరాచారి, ప్రధానోపాధ్యాయులు భువనేశ్వరి, భాస్కర్, ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, నీలేష్, ఆదినారాయణ, శివారెడ్డి, సోమశేఖర్, శ్రీనివాసులు, నాగమణి, గిరీష్, రంగారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే గ్యాస్ సిలిండర్ డెలివరీ

**ప్రజాశక్తి-రామాపురం**

గ్యాస్ సిలిండర్ అవసరమైన వినియోగదారులు ముందుగానే గ్యాస్ కార్యాలయానికి బుకింగ్ చేసుకుంటే ఇంటి వద్దకు సిలిండర్లును డెలివరీ చేస్తారని కడప, అన్నమయ్య జిల్లాల సేల్స్ ఆఫీసర్ ప్రవీణ్ అన్నారు. మండలంలోని హసనాపురం పంచాయతీ ప్రభాకర్ ఇండియన్ గ్యాస్ కార్యాలయంలో మంగళవారం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ అవసరమైన వినియోగదారులు ముందుగా బుక్ చేసుకోవాలన్నారు. మండలంలో గ్యాస్ కనెక్షన్ లేని నిరుపేదలు ఎవరైనా ఉంటే ఉజ్వల గ్యాస్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉజ్వాలగ్యాస్ మంజూరైన నిరుపేదలకు ఐదు కేజీలు గ్యాస్‌లు ఉన్నాయని అవసరమైన వారు ఈ సిలిండర్‌ను తీసుకువెళ్లాలని సూచించారు. గ్యాస్ వినియోగదారులు గ్యాస్ అవసరం ఉన్న వారు బుక్ చేసుకుంటే వారికి వార్ల బ్యాంక్ ఖాతాలో సబ్సిడీ జామవుతుందని లేనిపక్షంలో జమ కాదని అన్నారు. కార్యక్రమంలో రాయలసీమ సంయుక్త కార్యదర్శి సివి సుబ్బారెడ్డి, ఇండియన్ గ్యాస్ యజమాని మేనేజర్ రమణారెడ్డి, ఈశ్వరమ్మ, గ్యాస్ డెలివరీ బాయ్స్ వంశీ, ధనుంజయరెడ్డి, శివ, కుద్దుష్ పాల్గొన్నారు.



బిఫామ్ తీసుకుంటున్న తాళ్లపాక సుబ్రహ్మణ్యం

## బిఎస్‌పి అభ్యర్థిగా తాళ్లపాక సుబ్రహ్మణ్యం

**ప్రజాశక్తి-పుల్లంపేట**

మండల పరిధిలోని ఆర్.రంగంపల్లి దళితవాడకు చెందిన తాళ్లపాక సుబ్రహ్మణ్యంను బిఎస్‌పి అధిష్టానం రైల్వేకోడూరు నియోజకవర్గ బిఎస్‌పి అభ్యర్థిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో పార్టీ కి పూర్వ వైభవం తీసుకొస్తామని తెలిపారు. నియోజకవర్గ సమస్యలపై పోరాడతానని తనపై నమ్మకం ఉంచి తనను అభ్యర్థిగా ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల సంక్షేమం కోసం బిఎస్‌పిని ఆదరించాలని కోరారు.

## స్పీడ్ బ్రేకర్‌లు ఏర్పాటు

### - కమిషనర్ మనోహర్ వెల్లడి

**ప్రజాశక్తి-బి.కొత్తకోట**



వేగ నియంత్రణకు ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్

అతివేగం అనర్ధదాయకం, మితవేగం శ్రేయస్కరమని నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్.మనోహర్ పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని బైపాస్ రోడ్డులో ద్విచక్ర వాహనదారులు అధిక వేగంతో వెళుతున్నారనే విషయం కమిషనర్ దృష్టికి వచ్చింది. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు మంగళవారం బైపాస్ రోడ్డులోని నగర పంచాయతీ కార్యాలయం దగ్గర స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. నగర పంచాయతీ సంబంధించిన రోడ్డు అని స్కెచ్‌లో ఉండడంతో పోలీసు అనుమతి తీసుకొని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణంలోని కరెంట్ కాలనీ, జయశ్రీకాలనీ వెళ్లే బైపాస్ రోడ్డులో మరో రెండు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసి పూర్తిగా సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కమిషర్‌కు విజ్ఞప్తి చేశారు. త్వరలోనే మరో రెండు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సంక్షేమ పథకాల అమల్లో ఎపి అగ్రగామి

**ప్రజాశక్తి-బి.కొత్తకోట**

సంక్షేమ పథకాల అమలులో ఎపి అగ్ర గామిగా నిలిచిందనివ వైసిపి సచివాలయ కన్వీనర్ చాంద్‌బాషా పేర్కొన్నారు. మంగళ వారం పట్ట ణంలోని ఒకటో సచివాలయ పరిధిలో నూతనంగా మంజూరైన పింఛన్లను సచివాలయ అధికారులు సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటే యాలన్నారు. ఎమ్మెల్యేగా ద్వారకనాథ్‌రెడ్డిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.పెంచిన పింఛన్లతో పాటు నూతన పెన్షన్లను లబ్ధిదారులకు అందించినట్లు ఆయన తెలిపారు.



పింఛన్లను అందిస్తున్న చాంద్‌బాషా

# క్రైం కార్నర్

## నాటుసారా స్వాధీనం

**ప్రజాశక్తి-తంబళ్లపల్లి**

నాటుసారా విక్రయిస్తున్న మహిళను అరెస్టు చేసి వారి నుంచి ఎనిమిది లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నటు ఎస్ఐ లోకేష్ రెడ్డి తెలిపారు. మండలంలోని ఎగువ సుగాలి తాండకు చెందిన బి.ప్రమీల కుక్క రాజుపల్లి క్రాస్ రోడ్‌లో సారా అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో అక్కడికి వెళ్లి ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఆమె వద్ద నుంచి ఎనిమిది లీటర్ల నాటుసారా స్వాధీనం కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.